విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 26 డిసెంబర్ 2023

26నుండి ఆడుదాం ఆంధ్ర క్రీడలు : కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : ఈ నెల 26 నుండి 47 రోజుల పాటు జిల్లాలో 691 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర పండుగ వాతవరణంలో నిర్వహించేలా అందుకుతగ్గ ఏర్పాట్లు పూర్తియ్యాయని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో “ఆడుదాం ఆంధ్ర” క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సాంప్రదాయ క్రీడల ఆటవిడుపుకు క్రీడాకారులు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.క్రికెట్, వాలీబాల్, కుడ్డీ, జో-లో, బ్యాడ్మింటన్ పోటీల కు సంబంధించి జిల్లాలో మొత్తం 1,53,423 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారని, అలాగే క్రీడాభిమానులు కూడా 15150 మంది నమోదు చేసుకున్నారు. జిల్లాలో మొత్తం 500 కు పైగా క్రీడల నిర్వహణకు మైదానాలు గుర్తించామని క్రీడాకారులు అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు అన్ని శాఖాధికారులు నిమగ్నమయ్యారని తెలిపారు .జిల్లా కేంద్రంలో ప్రారంభోత్సవానికి నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ వేదికగా నిర్వహించనున్నామని ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి, పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొననున్నారని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని

జయప్రదం చేయండి

---- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ----

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లా వ్యాప్తంగా సిపిఐ 99 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని వాడవాడలా ఎర్రని జెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 10 గంటలకు రేణిగుంట మండల సమితి శాఖ కార్యదర్శి సమావేశం రేణిగుంట బ్రిడ్జి వద్ద మురళి అధ్యక్షతన జరిగింది. రేణిగుంట మండల సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించిందన్నారు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కృషి ఎంతో ఉందన్నారు. కూడు గూడు గుడ్డ ప్రతి ఒక్కరికి ఉండాలని కమ్యూనిస్టు పార్టీ ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిందన్నారు. మండలంలో అభివృద్ధిలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో ఉందని అనేక పోరాటాలు నిర్వహించి పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంలోనూ కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని ఈనాటికి రేణిగుంట మండలంలో అనేక కాలనీలకు కమ్యూనిస్టుల పేర్లు ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు. దేశంలో మతోన్మాద పార్టీ బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడంలో కూడా పార్టీ ముందు వరుసలో ఉందని ప్రజానీకానికి తెలియజేశారు. రేణిగుంట మండలంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మించినటువంటి కాలనీలలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు రాబోయేటువంటి ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య రాకుండా ముందుకు జాగ్రత్తలు ప్రభుత్వ అధికారులు బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

2లో

ఇన్ ఛార్జిలతో ఇంకెంతకాలం?

ఆలయంలో గాడి తప్పుతున్న పరి‘పాలన’ - ఏటు చూసినా అక్రమాలు.. పట్టించుకోని ఉన్నతాధికారులు



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్రంలో తిరుమల పుణ్యక్షేత్రం తర్వాత అతిపెద్ద దేవాలయం, ఆదాయంలో రెండో స్థానంలో ఉన్నది శ్రీకాళహ స్తీశ్వరాలయం. మరి ఈ ఆలయంపై ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తోందో అర్థం కాని పరిస్థితి. దాదాపు ఏడాదికి సుమారు రూ.130 కోట్ల ఆదాయం వస్తున్నా ఒక ఒక రెగ్యులర్ కార్యనిర్వాహణాధికారిని కూడా నియమించలేని దౌర్భగ్య స్థితిలో ఉంది. ఆలయాల్లో ఎప్పుడూ లేని విధంగా స్థానిక నాయకుల ఒత్తిడి మేరకు అధికారుల నియామకం ఉండటం విమర్శలకు తావి స్తోంది. మరి వచ్చే వారు నాయకులు చెప్పినట్లే నడుచుకుంటు న్నారనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వం నియమించే అధికారులను పూర్తిస్థాయి కార్యనిర్వ హణాధి కారిగా నియమిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు కానీ ఇన్చార్జిలతో పాలన నెట్టుకొని రావాలంటే వచ్చే అధికారులకే కాకుండా ఆలయానికి కూడా పరిపాలన కుంటుబడి ఎక్కడి అభివృద్ధి పనులు అక్కడే అన్న విధంగా తయారైంది. కొన్నాళ్లుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇదే పరిస్థితి నెలకొంది. దీనిబట్టి చూస్తే పాలకులకు ఆలయంపై ఏ మాత్రం శద్ధ ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా దేశం వ్యాప్తంగా అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. రోజు రోజుకు భక్తుల తాకిడి భారీగా పెరిగిపో తోంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి గతంలో పెద్దిరాజు, చంద్రశేఖరరెడ్డిలు రెగ్యులర్ ఈవోగా ఉండేవారు. వారు వెళ్లిపోయాక సంవత్సరాల తరబడి ప్రభుత్వం ఇన్చార్జిలతోనే నెట్టుకొస్తోంది. కొన్ని నెలల క్రితం ఆలయానికి ఇన్చార్జి ఈవోగా సాగరా బాబు ఉండేవారు. ఆయన ఆర్జేసీగా ఉండటం వల్ల ఆయన పరిధిలో ఉన్న మిగిలిన ఆలయాలన్నింటిని పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీంతో ఆలయ పరిపాలన అస్థవ్యవస్థంగా ఉండేది. ఆయన తర్వాత ప్రభుత్వం అన్నవరం ఈవో గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్అజాద్ ను ఈవోగా నియమిస్తే ఇక్కడ పాలకులు ఆయనతో వేగలేమని ఇక్కడ కు రానీయకుండానే దుర్గ గుడి ఆలయానికి ఈవోగా ఉన్న ఆర్డీవో రామారావును

2లో

జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

8లో

పండుగ వాతావరణంలో

ఆడుదాం ఆంధ్రా ఏర్పాట్లు

---- కమిషనర్ హరిత ----

విశాలాంధ్ర -తిరుపతి : ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఏర్పాట్లు పండుగ వారతా వరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాల ఏర్పాట్లపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్నివిభాగాల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 26 వ తేదీ నుండి ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ క్రీడోత్సవాల ఏర్పాట్లు పండుగను తలపించేలా చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. నగరంలోని 102 సచివాలయాల పరిధిలో 29 క్రీడా మైదానాల్లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి క్రీడలు నిర్వహిస్తారని అన్నారు. ఇప్పటికే సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి టీంలు కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో మ్యాప్ అయిన క్రీడా మైదానాల్లో అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాస్థాయి నుంచి సచివాలయాలకు క్రీడాసామగ్రి చేరిందన్నారు. ప్రతి క్రీడా మైదానం వద్ద అంపైర్లు ఏర్పాటు, పర్యవేక్షణ అధికారులను సైతం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని అన్నారు. అందరూ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేసి పోటీలను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో

2లో

ఇన్ ఛార్జిలతో ఇంకెంతకాలం?

(మొదటి పేజీ తరువాయి) ఈవోగా నియమించారు. రాష్ట్రంలో శ్రీకాళహస్తీశ్వ రాలయం తర్వాత విజయవ కనకదుర్గమ్మ ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇక్కడ కూడా ఇదే పరిస్థితి నెల కొంది. ఈ ఆలయాన్ని అటు శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని ఈయన పర్యవేక్షించాల్సి ఉంది. దీంతో పరిస్థితి ఇబ్బంది కరంగా మారింది. సుమారు 360 కిలోమీటర్లు దూరంలో ఉన్న దుర్గమ్మ గుడిని ఆలయాన్ని చూసుకోవడం ఎవరికైనా ఎంతో ఇబ్బంది కరమైన పరిస్థితే కానీ ప్రభుత్వానికి ఇవేమీ పట్టవు వారు అనుకున్నది చే సేస్తారు. కనీసం జిల్లాలోనే ఆలయాల్లో పరిపాలన పర్యవేక్షించే పరిస్థితి ఉన్నా కొంతమేరకు ఇబ్బంది ఉండేది కాదు కానీ ఎక్కడో విజయవాడలో ఆలయాన్ని ఇక్కడ ఆలయాన్ని రెండు పర్యవేక్షిం చాల్సి రావడం ఇబ్బంది కరంగా మారింది. గాడితప్పిన పరిపాలన. ..సాధారణంగా ఈవో ఉంటేనే అంతంత మాత్రంగా ఉండే ఆలయం పరిస్థితి రెగ్యులర్ ఈవో లేకపోవడంతో పరిపాలన గాడిత ప్పుతోంది. దళారులు, కొంతమంది కిందిస్థాయి సిబ్బంది అంది నకాడికి అందినట్లు దోచేస్తున్నారనే విమర్శలున్నాయి. ఆలయంలోనే పీఆర్వో కార్యాలయంలో ఒకరిద్దరు అధికారులుంటే అక్కడ అనధికారకంగా ఏకంగా సీట్లో కూర్చునే భక్తులను తిప్పే వారు పందల్లో ఉంటున్నారు. వీరిలో ఒక్కరంటే ఒక్కరు ఉద్యోగులు కాదు.. ఏ ఒక్కరికి అనుమతి లేదు. కానీ వందల సంఖ్యలో నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు ఇక్కడే తిష్టవేసి భక్తుల నుంచి ఇష్టం వచ్చినట్లు దోచుక్కోవడం పంచుకోవడం వీరికే చెల్లు. ఇదేమని అడిగినా.. ఇదేమని ప్రశ్నించినా నాయకుల నుంచి ఉన్నతాధికారులకు ఫోన్లు దీంతో ఎవరూ ఏం అడగలేని పరిస్థితి. సాధారణంగా ఆలయంలో రెగ్యులర్ లేదా కాంట్రాక్ట్, లేదా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తారు. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో రూటే సపరేటు ఇక్కడ ఏ రకమైన ఉద్యోగి కాకపోయినా నాయకుల పలుకుబడి, అండదండ ఉంటే చాలు దర్జాగా ఆలయంలో హల్ చల్ చేయవచ్చు. భక్తుల నుంచి అందినకాడికి అందినంత దోచేసుకోవచ్చు. అధికార పార్టీ పేరు ఒక్క ఆలయంలోనే సుమారు వంద మంది అనధికార వ్యక్తులు దందా సాగిస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా తయారైందో అర్థం చేసుకోవచ్చు. ఇదీ ఇలా ఉంటే ఆలయం మొత్తం అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. రాహుకేతుపూజల నుంచి అభిషేకాలు, సేవలు ఇలా ఎందులో అయినా పైసలు ఇవ్వందే పూజలు కూడా జరగడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇక ఆలయ పరిపాలన విషయంలో అయితే ఎటుచూసినా ఆరోపణలే విన్పిస్తున్నాయి. ఏ విభాగం చూసినా ఏ మున్నది గర్వకారణం అంటూ దాదాపు చాలా విభాగాలపై తీవ్రస్థాయిలో ఆరోపణలు వస్తున్నాయి. ఉన్న ఇన్చార్జి ఈవో ఎప్పుడు ఆలయంలో విధుల్లో ఉంటాడో, ఎప్పుడు ఉండడో ఎవరికి అర్థం కాని పరిస్థితి. పాలన మొత్తం అస్తవ్యస్తంగా తయారైనా దేవాదాయశాఖ మాత్రం నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తోందని భక్తులు వాపోతున్నారు. నత్తను తలపిస్తున్న మాస్టర్ ప్లాన్.. సుమారు వంద కోట్లను పెట్టి ప్రభుత్వం చేపట్టిన మాస్టర్ప్లాన్ నత్తతో పోటీ పడుతోంది. దుకాణాలు, భవనాలు నిర్మాణాలు ఏళ్లుగా గడిచింది సంవత్సరాలు కావ స్తున్నా ఇప్పటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడని పరిస్థితి. ఒకటి రెండు చోట్ల నిర్మాణాలు కోర్టుల్లో ఉన్నా మిగిలిన ప్రాంతాల్లో ఎలాంటి సమస్య లేదు. కానీ ఈ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పోయింది. ఆలయానికి భక్తుల తాకిడి రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతోంది. అది ఏ స్థాయిలో అంటే స్వర్ణముఖి నదిలో కార్లను, బస్సులను పార్కింగ్చేస్తున్నా మిగిలిన ప్రాంతాల్లో సరిపోని పరిస్థితి. అంతేకాకుండా భక్తులు ఆలయంలోకి వెళితే అభిషేకాలు, పూజలు సేవల సమయంలో గంటల కొద్ది సమయం పడుతోంది. ఇక దీపారాధన సమయంలో అయితే మరింత ఇబ్బంది ఏర్పడు తోంది. అన్ని కోట్ల ఆదాయం వస్తున్నా ఆలయం మాత్రం వారికి తగ్గట్లు కనీస సౌకర్యాలు కల్పించలేకపోతోంది. సరిపడ్డ అతిథిగృహాలను నిర్మించకపో వడంతో వేలాది మంది భక్తులు ఆలయం వెలుపల రోడ్డుపైనే సేద తీరాల్సి వస్తోంది. దేవస్థానంకు సంబంధించి వేలాది ఎకరాల స్థలం ఉన్నా ఎందుకు ఉపయోగం లేకుండా పోతోన్నాయి. అంతేకాకుండా కనీసం మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేయలేక ప్రైవేటు అతిథిగృహాలవైపు వెళుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చే సుకోవచ్చు. రెగ్యులర్ ఈవో ఉంటే అభివృద్ధి పనులే కాకుండా పరిపాలన కూడా ఎంతో చక్కగా జరిగే పరిస్థితి ఉంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ ఈవోను నియమించాలని భక్తులు కోరుతున్నారు.

జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవం వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ప్రజలకు, కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్ రాధాకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసిరాజు సిపిఐ మండల కార్యదర్శి మోహన్ రెడ్డి ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వైఎస్ మనీ ఏఐటియుసి నగర కార్యదర్శి కార్తీకు మహేంద్ర జేవీ చలపతి చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) చేయాల్సిన ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, ఆర్.ఓ. సేతు మాధవ్, సూపరింటెండెంట్ రవి, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ మేనేజర్ సయ్యద్, డి.ఈ.లు, పి.ఈ.టి లు, తదితరులు పాల్గొన్నారు.

కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐపీఎస్‌కు సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరిలో శ్రీ వెంకటేశ్వర ప్రెస్ అధిపతి శ్రీ కోన వెంకటేశ్వరరావు పెద్ద కుమారుడైన శ్రీ కోన వంశీకృష్ణ ఐపీఎస్ బెంగళూరు సిటీ లోకాయుక్త కమీషనర్ .కి శ్రీకృష్ణదేవరాయ సంఘం మరియు వెంకటగిరి టౌన్ పురప్రముఖులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు తోట కృష్ణయ్య, అంజూరి చిరంజీవిలు కందాల తిరుపాల్, ముద్దు కృష్ణయ్య ఇతర జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శాంతి సందేశం ఏసు జననం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఏసు జననం సర్వ సృష్టికి ఓ శాంతి సందేశమని, ఏసు ఆగమనం మానవాళికి ఓ శాంతి దూత రాక అని ఎంపీపీ లత అన్నారు బేతేల్ షారోన్ చర్చిలో ఆదివారం ఫాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు.. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ క్రిస్మస్ కేక్ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఆర్తుల కన్నీళ్లను ప్రజల పాపాలను తన రక్తంతో కడిగి పరిశుద్ధులను చేసేందుకు దేవుని సువార్తను మోసుకొచ్చిన దేవుడు ఏసు అని అన్నారు. అలాగే పలువురు మాట్లాడుతూ ఏసు ప్రభువు యొక్క శాంతి మార్గాలను వివరించారు. పేదలకు అన్నదానం చేశారు. అనంతరం ఫాస్టర్ ఆశీర్వాదం మాట్లాడుతూ చర్చి అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ ప్రతి ఏటా 50 కేజీల కేక్కు విరతణ చేస్తున్న మాజీ జడ్పీటీసీ శ్రీరాము లునాయుడు కుటుంబానికి మేము ఎప్పుడూ రుపడి ఉంటామని తెలిపారు. అలాగే కార్వేటినగరంలోని ఫాస్టర్ సరోజనిదేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యేహోవా ఈరే కార్మర్లోర్ చర్చిలో కూడా క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా కొల్లాగు ంట సీఎస్ఐ. అల్లాగుంట సీఎస్ఐలతో పాటు పలు గ్రామాల్లో ఉన్న చర్చిలలో క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయ వర్మ ఉప సర్పంచ్ శేషాద్రి, దినకర్, పాస్టర్లు బాబు,హరిబాబు, పలువురు పాల్గొన్నారు.

అటల్ బిహార్ వాజ్ పేయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గుడిపాల : బడి పంతులు కొడుకు నుండి భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు గాను పూర్తికాలం ప్రధానమంత్రిగా (1998-2004) పని చేసిన తొలి కాంగ్రెసేతర వ్యక్తిగా రికార్డులకెక్కి సంకీర్ణ ప్రభుత్వాన్ని కూడా తన పరిపాలన దక్షతతో సమన్వయం చేసుకుంటూ సమర్థ వంతంగా దేశ ప్రగతికి బాటలు వేసి రాజకీయాలకు అతీ తంగా అందరి అభిమానాన్ని చూరగొన్న దివంగత మాజీ ప్రధానమంత్రి వర్యులు,భారత మాత ముద్దుబిడ్డ, భారతరత్న "మాన్యశ్రీ అటల్ బీహారి వాజ్ పేయి 99వ జయంతి సంద ర్భంగా గుడిపాల మండలం 197 రామా పురం, కిలారిపల్లి , చీలా పల్లి గుడిపాల క్రాస్, చిత్తపార గ్రా మాలలో బిజెపి జండా ఎగురవేసి అటల్ బిహారి వాజ్పాయ్ కి పుష్పాంజలి ఘటించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా, సోమనాథ్ గౌడ్, ఏలుమలై , కుమార్ బాబు, శేఖర్, శరవణ, సుధీర్ కుమార్, నాటాం పెరుమాళ్, సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో మోహిత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర - పాకాల : సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని ప్రార్థనలు నిర్వహించి చర్చి ఫాదర్ చే ఆశీర్వాదం పొందారు. చర్చికి మైక్ సెట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు రూరల్ మండలంలోని నరసింగరాయనిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995-1996 సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న కురుగొండ్ల

విశాలాంధ్ర - తిరుపతి : క్రిస్మస్ రోజున వెంకటగిరి పట్టణంలోని కాశీపేట, మేరీమాత చర్చి నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో పాల్గొన్ని పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఆయన మాట్లాడుతూ కరుణామయుడైన యేసు ప్రభువుని ఆదర్శంగా తీసుకొని ప్రతి జీవి పట్ల ప్రేమ దయ ఆదరణ చూపించాలని ఆయన దయవల్ల ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల నిరసనలు

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సమస్యలపై చేపట్టిన సమ్మె సోమవారానికి 14 రోజుకు చేరింది. ఈ సందర్భంగా చిత్తూరులో దీక్ష లు ప్రారంభించిన ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ పండగలకు కూడా దూరం చేస్తూ వస్తుల తో నింపిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని ధ్వజ మెత్తారు. జగన్మోహన్ రెడ్డి క్రిస్మస్ సందర్భంగా ఆయన కానుక ఇస్తారు అనుకుంటే ఆయనకు మాట ఇచ్చి అంగన్వాడిల విష యంలో మాట నిలబెట్టుకునే ధైర్యం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల విషయంలో మొండిగా వ్యవహరించవద్దని గతంలో ఇదేవి ధంగా వ్యవహరించిన ప్రభుత్వాలకు తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వచ్చిందని ఈ ప్రభుత్వానికి కూడా అది తప్పదని హెచ్చ రించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, కనీస వేతనం అమలు విషయంలో ముందుకు వేయకపోవడం దుర్మార్గమ న్నారు. ఎమ్మెల్యేలు మంత్రులు మహిళలపై ఇష్టారాజ్యంగా నోరు పారేసుకుంటూ ఉంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి చూస్తూ ఊరుకో వడం మౌనమే అంగీకారమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్పందిం చకపోతే ఎన్ని పండగలు అయినా ఇక్కడే చేసుకుంటామని తెలిపారు. 26 నుండి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం కాళీ ప్లేట్లు గరిటలతో శబ్దం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తామని, బుధవారం ప్రజాప్రతినిధులకు సామూహిక వినతి పత్రాలు, 28నుండి రిలే దీక్షలు చేపడతామన్నారు. నూతన సంవత్స రంలో మూడవ తేదీన కలెక్టరేట్ ముట్టడి చేస్తామని దీనికి ప్రభు త్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్, నాయకు రాలు రమాదేవి, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ నాయకులు సుజని, బుజ్జి,రాధ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు శ్రీకాళహస్తిలోని బేరి వారి మండపం వద్ద సోమవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా బీజేపీ జెండాను ఎగురవేశారు. అనంతరం అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ... అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బీజేపీ దేశ వ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవంగా పాటించడం జరుగుతోందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శాలకు అనుగుణంగా నేడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుపరిపాలన సాగిస్తున్నారన్నారు. అరవై సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధి... ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వంలో అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు తెలిసిందన్నారు. అవినీతి కుంభకోణాలు, లంచగొండి తనంతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని బలహీన పరచడమే కాకుండా ప్రపంచంలో దేశానికి గుర్తింపు లేకుండా చేసిందని విమర్శించారు. నేడు ప్రపంచ దేశాల్లో భారతదేశానికి మంచి గుర్తింపు తీసుకుని వచ్చిన ఘనత ప్రధానమంత్రి మోదీకే దక్కుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కండ్రిగ ఉమ, మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, భరత్ నాయుడు, ఢిల్లీ, అమరనాథ్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు

కాసరం చర్చికి ఇన్వర్టర్ వితరణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కాసరంలో గల చర్చికి సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని సోమవారం ఇన్వర్టర్ వితరణగా ఇచ్చారు. చర్చి నిర్వాహకులు ఈ ఇన్వర్టర్ స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా వాక్యం చదివి ఆశీర్వదించారు. ఈ ప్రార్థనలో కాసరం పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 300మంది పాల్గొన్నారు. చర్చి అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి చర్చి నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ యేసు దానం, పిల్లమేడు సర్పంచ్ కర్ర మణి, కనపర్తి ఎంపీటీసీ గోన సుబ్రహ్మణ్యం, మహేష్ నాయుడు, బాలాజీ రెడ్డి, వంశీ, భాస్కర్, మాధవయ్య, డాక్టర్ కిషోర్ ,డాక్టర్ ప్రసాద్, నాగరాజు, కాలయ్య, ప్రజాపతి పరంధామయ్య, మనోహర్, సురేష్, ప్రతాప్, లక్ష్మణ్, భరత్ యువత సభ్యులు పాల్గొన్నారు.

చంద్రగిరి నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి క్రిస్మస్‌శుభాకాంక్షలు

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రపంచవ్యాప్తంగా సోమవారం క్రిస్టమస్ సందర్భంగా క్రైస్తవ సోదరులందరు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని తుడా చైర్మన్ వైకాపా చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలుగా ఆయన పేర్కొన్నారు.మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. ప్రజలకు కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు లభించాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ సందర్భంగా చంద్రగిరిలో ని చర్చిల్లో మోహిత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేయగా ఫాదర్ లు ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రిస్టియన్ సోదర సోదరీ మణులు పాల్గొన్నారు.

సత్యవేడులో ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పాయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడులో దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు మునిప్రతాప్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు సత్యవేడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వాజపేయ్ చిత్రపటానికి పూలమాలవేసి ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ముని ప్రతాప్ మాట్లాడుతూ ప్రధానమంత్రిగా అటల్ బిహారీ వాజ్పేయి దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు.నిత్యవసర వస్తువులు ధరలు నేడు ఆకాశాన్ని అంటుతున్న తరులో నాడు వాజ్పేయి హయాంలో ధరలు పూర్తిగా అదుపులో ఉన్న విషయాన్ని పూర్తి చేశారు.ఇందులో భాగంగానే ఎరువుల ధరలు కూడా ఆనాడు తగ్గిందన్నారు.ప్రధానమంత్రిగా వాజ్పేయి తీసుకున్న నిర్ణయాల వల్లే పూర్తిస్థాయిలో అన్ని వస్తువుల ధరలు తగ్గిందన్నారు.దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించి ప్రజలకి సుపరిపాలన అందించిన మహా నేత వాజ్పాయ్ అని కొనియాడారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేశారు. వాజ్పేయి జన్మదిన పురస్కరించుకొని పుర ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు రెడ్డి, మోహన్ బాబు,ఎర్రశెట్టి,ఓబీసీ మోర్చా నియోజక వర్గ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మునికృష్ణయ్య,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి వాసు,మండల ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ,కార్యదర్శి నరేంద్ర,మండల ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశవులు, మహిళామోర్చ అధ్యక్షురాలు ఉష,సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో కోలాహలంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి.ఆదివారం అర్ధరాత్రి ఏసు జనన్నాని స్వాగతిస్తూ ప్రారంభమైన వేడుకలు సోమవారమంతా కొనసాగాయి.క్రీస్తు నామస్మరణతో చర్చిలు మార్మోగాయి.ప్రత్యేక ప్రార్థనలు,ఏసు గీతాలాపనలు,సేవా కార్యక్రమాలు జరిగాయి.సత్యవేడు పట్టణంలోని సీఎస్ఐ,రోమన్ క్యాథలిక్ చర్చి, బెరాక ప్రార్థన మందిరం,అపోస్తలిక్ చర్చి, చర్చి ఆఫ్ ద క్రీస్ట్,లూథరన్ చర్చిలతో పాటు పలు గ్రామాల్లో చర్చిల్లో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు చేశారు.అనంతరం ఆయా చర్చిల్లో ఫాదర్లు పవిత్ర బైబిల్ చదివి క్రీస్తు సందేశాన్ని వినిపించారు. వాక్య పరిచర్య చేశారు.ఈ నేపథ్యంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పలు చర్చిలో క్రైస్తవులు,చిన్నారుల సందడి మధ్య కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ క్రమంలో పలువురు చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్నాయి.

క్రిస్మస్ సంబరాల్లో భాగంగా కుష్టు రోగులకు నూతన వస్త్రాలు బహూకరణ

విశాలాంధ్ర - ఏర్పేడు : క్రిస్మస్ సంబరాల్లో భాగంగా ఏర్పేడు లోని డేవిడ్ రీస్ ఆసుపత్రి నందు ఆ ఆసుపత్రి అడిషనల్ డైరెక్టర్ మరియు ట్రస్టు సెక్రెటరీ డాక్టర్ వై ప్రవీణ్ కుష్టు రోగులకు నూతన వస్త్రాలని బహూకరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ క్రొత్తగా నిర్మించిన ఓపి భవనం మరియు వార్డు నందు అన్ని జబ్బులకు వైద్య సదుపాయాన్ని అందిస్తున్నామని అన్నారు ఈ ఆసుపత్రి నందు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని ఈ సౌకర్యాన్ని చుట్టుపక్కల ప్రాంతాల మరియు గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ ఆసుపత్రి నందు ఉచిత అంబులెన్స్ 24 గంటలు సిద్ధంగా ఉంటుందని ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. దాదాపు 50 సంవత్సరాల నుంచి అనేకమంది పేద ప్రజలకు సేవలు అందించిన ఆసుపత్రి నందు సేవలు అందించడం ఒక భాగ్యం అని అన్నారు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని సి బందపల్లి గ్రామంలో గల పీపుల్స్ హోప్ చర్చ్ లో ఈరోజు క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు, ఈ వేడుకలలో చర్చ్ పాస్టర్ డి. జైపాల్ విల్సన్ మరియు గుడిపాల మండలం జనసేన వైస్ ప్రెసి డెంట్ జే రమేష్, మల్లెల శివ మరియు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి జీసస్ జన్మదిన దినాన్ని స్మరించుకొని బైబిల్ వాక్యాలు చదివి అనంతరం మధ్యాహ్నం భోజనం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులకు సాల్వతో సన్మానించి ఆహ్వానం పలికారు.

మున్సిపల్ కార్మికురాలికి తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో పని చేసే పారి శుద్ధ్య కార్మికురాలికి సోమవారం ఉదయం తృటిలో ప్రమాదం తప్పింది. భారీ వాహనాలకు శ్రీకాళహస్తి పట్టణంలోకి ప్రవేశం లేదు. అయినా యథేచ్ఛగా భారీ వాహనాలు ప్రవేశిస్తుండడంతో ప్రమాదాలు జరుగుతు న్నాయి. రద్దీగా ఉండే జయరామారావు వీధిలో ఉదయం చెత్త సేకరించే నిమి త్తం విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికురాలిపై భారీ లారీ దూసుకు రావడంతో గమనించిన కార్మికురాలు అప్రమత్తమై పక్కకు తప్పుకుంది. దీంతో ఆమె స్వల్ప గాయాలతో బయటపడింది. చెత్త వాహనం ధ్వంసం అయ్యింది. మున్సిపల్ కార్మికురాలు అప్రమత్తం అవడంతో పెను ప్రమాదం నుంచి తప్పించు కోగలిగింది. లేదంటే ఆమె ప్రాణాలకే ముప్పు ఏర్పడేది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భారీ వాహనాలు పట్టణంలోనికి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

క్రిస్మస్ వేడుకల్లో జనసేన నేతలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం కాసా గార్డెన్ వద్ద గల లూథరన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా పాల్గొన్నారు. క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసు ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, కావలి శివకుమార్, పేట చిరంజీవి, పేట చంద్ర, రవి కుమార్ రెడ్డి, గురవయ్య, కవిత, శారద, రాజ్య లక్ష్మి, లక్ష్మి, గాయత్రి, హేమంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమతత్వమే క్రీస్తు సందేశం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

---- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు ----

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: సర్వోన్నతమైన స్థలములో దేవునికి మహిమయు ఆయనకు ఇష్టులు లైన మనుషులకు భూమి మీద సమాధానము కలుగును గాక, దయాళుడు నిరంతర స్తోత్రార్హుడు సర్వోన్నతుడు దేవుని ప్రేమ తత్వమే క్రీస్తు సందేశం క్రైస్తవ బోధకులు విశ్వాసులకు బోధించారు మండలంలోని 28 పంచాయతీలలో తోపాటు మండల కేంద్రంలో ఉన్న ప్రార్థన మందిరాల్లో సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు, పేదలకు బట్టలు పంపిణీ చేశారు, అన్నదానం చేపట్టారు, క్రైస్తవ సోదరులు స్నేహితులకు విందులు వినోదాలు ఏర్పాటు చేసి దేవుని యొక్క గొప్పతనాన్ని సువార్త ద్వారా వెల్లడపరిచారు. నీర్పాకోట ఏవాంజికల్ చర్చ్ ఆఫ్ ఇండియా పాస్టర్ జైపాల్, సి ఎస్ ఐ పాస్టర్ ఆశీర్వాదం, బెదిరిస్తా ప్రార్థన మినిస్ట్రీ దైవ సేవకులు జాన్ పీటర్, మరనాత పాస్టర్ మార్క్స్ ఏసుక్రీస్తు మహిమ సువార్త పరిచర్యలు సంఘం పాస్టర్ సాల్మన్ రాజ్, పల్లమాల గ్రామంలో లూథరన్ చర్చ్ దైవ సేవకులు ఏసుక్రీస్తు బోధనలు యెషయా 9:6 ఏలయనగా మన కు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును. పాటు పల్లెలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు ఆలపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు ఆలపించారు, చిన్నపిల్లలు ఏసుప్రభు జననం పై నృత్యాలు చేపట్టారు, పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. క్రైస్తవులు కొత్త బట్టలు ధరించి దేవుని యందు భయభక్తులు కలిగి ప్రార్థన చేశారు. .

క్రిస్మస్ వేడుకల్లో బియ్యపు పవిత్రారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం కాసాగార్డెన్ వద్ద ఉన్న సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రా రెడ్డి పాల్గొన్నారు. అక్కడ ఆమె ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం విశ్వాసులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు నాని, ప్రేమ, కిరణ్, ప్రసాద్, యేసు, హరి, డేవిడ్, సుప్రియ, హేమ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి యేసు జనన్ని స్వాగతిస్తూ ప్రారంభమైన వేడుకలు సోమవారం అంతా కొనసాగాయి. చర్చిల్లో క్రీస్తు నామస్మరణ మార్మోగింది. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చర్చిల్లో పాస్టర్లు పవిత్ర బైబిల్ చదివి క్రీస్తు సందేశాన్ని వినిపించారు. వాక్య పరిచర్య చేశారు. పలువురు చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలో నిర్వహించిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కాగా పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నేతలు క్రిస్మస్ సందర్భంగా చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పరిష్కారం అయ్యేలా జగనన్న కళ్ళు తెరిపించు

విశాలాంధ్ర- సత్యవేడు: ఓ ప్రభువా మా సమస్యలు పరిష్కారం అయ్యేలా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరిపించాలని పలువురు అంగనవాడి కార్యకర్తలు వేడుకున్నారు.తమ సమస్యలు సాధన కోసం అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె ఆదివారంతో 14వ రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగానే సత్యవేడు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగనవాడి కార్యకర్తలు కట్ చేసి క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ గత రెండు వారాలుగా అంగన్వాడి కార్యకర్తలు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం దిగి రావడం లేదన్నారు.అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ఏసుప్రభు జగనన్న కళ్ళు తెరిపించాలని ఆయన కోరారు.ప్రధానంగా తెలంగాణ కన్నా ఇక్కడ అంగన్వాడీ కార్యకర్తలకు అధిక వేతనాలు చెల్లించాలన్నారు.మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చాలన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని అమలు చేయాలన్నారు.సర్వీసులో ఉండి చనిపోయిన కార్యకర్త కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు.పెండింగ్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల అద్దె, 2017 టి ఏ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు.అంగన్వాడీ సమస్యల పరిష్కారంలో ఇదే మొండి వైఖరిని అవలంబిస్తే పోరాటం తీవ్రతరము కాగలదన్నారుఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వం స్పందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తల నాయకులు నిర్మల,శాంతి,ఇందిర,సుభాషిని, భువన, కాంతమ్మ,భారతి,అబిద,గౌరీ,దివ్య,మంజుల,అనుష,రజిని, అనిల పాల్గొన్నారు.

అంగన్వాడీల ఆందోళనను ఉధృతం చేయండి :ఎన్‌డి రవి

విశాలాంధ్ర -తిరుపతి : అంగన్వాడీ కార్మికుల సమ్మె 14 రోజులకు చేరుకుంది ప్రభుత్వంలో చలనం లేదు జగన్మోహన్ రెడ్డి నిద్రపోతున్నాడు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను అవహేళన చేస్తోంది సమ్మెను ఉధృతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ స్ఫూర్తితో రేపటినుండి అంగన్వాడీ కార్మికుల సత్తా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రుచి చూపించాలని ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎం డి రవి పిలుపునిచ్చారుతిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్మికుల సమ్మె శిబిరానికి ఏఐటియుసి తిరుపతి నగర సమితి నాయకులతో కలిసి ఆయన వెళ్లి సంఘీభావం ప్రకటించారు ప్రతిరోజు ఏఐటీయూసీ నాయకులను అంగన్వాడీ కార్మికులు విజయం సాధించాలని అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 14 రోజులుగా శాంతియుత కార్యక్రమాలు జరిగాయని ఇకపై శాంతియుత కార్యక్రమాలు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేతగాని వారిలా మనల్ని చూస్తున్నారని అంగన్వాడి సత్తా ఏంటో అంగన్వాడి పోరాట పటిమ ఎలా ఉంటుందో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో వామపక్ష పార్టీలు 26వ తేదీ నుండి అంగన్వాడీ ఉద్యమంలోకి అడుగు పెడతామని ప్రకటించాలని ఈరోజు క్రిస్మస్ పండుగ జగన్మోహన్ రెడ్డి చల్లని చూపు తీయటి కబురు అంగన్వాడీ ఉద్యమ విరమణకు ఉపయోగపడుతుంది అని ఎంతో ఆశతో ఎదురుచూసిన ఆశ నిరాశైందని ఇకపై ఉపేక్షించాల్సిన అవసరం లేదని వీరోచిత పోరాటాలకు అంగన్వాడీలు సిద్ధం కావాలని అందుకు ఎర్రజెండాలు ఏఐటియుసి మీకు అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శివకుమార్ నగర నాయకులు హమాలి యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ బాబుఅతో యూనియన్ నగర అధ్యక్షులు సురేష్ ఏఐటీయూసీ తిరుపతి నగర ఆఫీస్ బేరర్స్ గణేష్,ఆర్ వి రమేష్, అల్లా బక్షు దాము రాము చౌదరి కిషోర్ మరియు నగర నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం ప్రాజెక్టు పరిధిలోని క్రిస్మాస్ రోజైన సోమవారం మూడు మండలలకు సంబంధించిన అంగన్వాడీలు కబడ్డీ ఆడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 14 రోజులు పూర్తి కావస్తున్న ప్రభుత్వం ఎలాంటి చర్చలకు పిలవకపోవడం దారుణమని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి మమత, ఏఐటియుసి రాధమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మె కార్యక్రమంలో కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీ రంగరాజపురం మండలాలకు చెందిన కార్యకర్తలు,హెల్పర్లు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ: కురుగొండ్ల

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి పట్టణములోని 17వ వార్డు, కలివేలమ్మ గుడి వీధి, పాత బస్టాండ్ నందు జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మరియు జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ రూపంలో లబ్ధిదారులకు అందజేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు రేపు తెలుగుదేశం మరియు జనసేన పార్టీల సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి వారికి వివరిస్తున్న వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జివర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంఛార్జీలు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంట్, నియోజకవర్గ అనుబంధ విభాగ కమిటీ, జనసేన జిల్లా కమిటీ నాయకులు, పట్టణ కమిటీ, అనుబంధ విభాగ కమిటీ, స్థానిక వార్డ్ కమిటీ నాయకులు, పట్టణ యువత, నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా రచయితల సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర-తిరుపతి: ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తిరుపతి జిల్లా భౌగోళికంగా ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుంది. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా రచయితల సంఘం ఏర్పాటు కావలసిన ఆవశ్యకతను గుర్తించి, పూర్తిస్థాయి రచయితల సంఘం కార్యవర్గం ఏర్పాటైంది.వ్యవస్థాపక కార్యవర్గం.గౌరవ అధ్యక్షులు: ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు అధ్యక్షులుడాక్టర్ సాకం నాగరాజు కార్యనిర్వాహక అధ్యక్షులు -శ్రీ తోట వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు:1. డాక్టర్ రాసాని,2. శ్రీ తమటం రామచంద్ర రెడ్డి,కార్యదర్శి:డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, సహాయ కార్యదర్శులు:1. శ్రీ యువశ్రీ మురళి 2. డాక్టర్ మాలేపట్టు పురుషోత్తమా చారి కోశాధికారి ఏసుగు అంకమ నాయుడుసలహా మండలి..ఆచార్య మధురాంతకం నరేంద్రడాక్టర్ శైల కుమార్ ఆచార్య మధుజ్యోతి గంగవరపు శ్రీదేవి వి.ప్రతిమ గాలి గుణశేఖర్ కార్యనిర్వాహక సభ్యులు.. ఆకుల మల్లేశ్వరరావు కలువగుంట రామమూర్తి పేరూరు బాలసుబ్రమణ్యం ఆర్.సి.కె.రాజు సురేంద్ర రొద్దా బొందు రామచంద్రారెడ్డి డి.మస్తానమ్మ నెమిలేటి కిట్టన్న శశికళ పెళ్ళూరు సునీల్ సుంకర గోపాల్ వాకా ప్రసాద్ వి.కృష్ణవేణినాదెండ్ల శ్రీమన్నారాయణ ఆముదాల మురళి తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ పంచాయతీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - వెంకటగిరి : క్రిస్మస్ పండుగ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ డక్కిలి మండలం నగవోలు పంచాయితీ చెన్నసముద్రంలో ఉన్న చర్చి ప్రార్థన మందిరములలో ప్రత్యేక పార్దన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమనులందరికీ పండుగ శు భాకాంక్షలు తెలియజేసిన నాగోల్ వైఎస్ఆర్సిపి నాయకులు కేసనని ప్రభాకర్ బాబు పాల్గొన్నారు..తరువాత చెన్నసముద్రంలో ఉన్న చర్చ నందు కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు సోదరిమణులకు గిఫ్ట్ అందజేశారు.వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులూ ప్రభాకర్ బాబు గారు మాట్లాడుతూ ఈ క్రిస్మస్ ద్వారా ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు నిండి ఉండాలని మరియు ఏసుక్రీస్తు ప్రభువు ఆశీస్సులతో రాబోయే 2024 ఎన్నికలలో మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు వెంకటగిరి నియోజకవర్గంలో మన నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని మీడియా ద్వారా తెలియజేశారు.

పూరిల్లు దగ్ధం - లక్ష నష్టం..!

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధమై లక్ష రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది.వివరాలలోకి వెళితే. .మండలంలోని దిగువపల్లు పంచాయతీ వైఎస్సార్ గిరిజన కాలనీకి చెందిన కళావతి,సెల్వి కి సంబంధించిన పూరిల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపో యిందని బాధితులు చెప్పారు.ఈ నేపథ్యం లో బాధి తులను ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు పలువురు స్పందించారు. ఈ క్రమంలో జనసేన నియోజకవర్గ బాధ్యులు పొన్నా యుగుందర్,సామాజిక కార్యకర్తలు పచ్చికాపల్లం కు చెందిన శ్రీలక్ష్మి మొబైల్స్ అధినేత ప్రసాద్,దేవలంపేట లోని సోక్రటీస్ స్కూల్ కరెస్పాండెంట్ గుణశే ఖర్,టిడిపి నియోజకవర్గ ఇంచార్జి థామస్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు లోకనాథ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి తదితరులు స్పందించి నిత్యావసర వస్తువులు బాధితులకు అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు.ప్రభుత్వ పరంగా గిరిజన బాధిత కుటుంబానికి పక్కా ఇళ్లు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

క్రిస్మస్ ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలోని స్థానిక పట్టణంలో క్రైస్తవులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ నేపథ్యంలో పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటే గౌడ్ పట్టణంలో ఉన్నటువంటి మూడు చర్చిలలో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా క్రైస్తవ నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. మొదట ఎం బి టి రోడ్డు లో ఉన్నటువంటి వేలూరు డైసీస్ సి ఎస్ ఐ మెయిన్ చర్చ్ నందు ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనగా ఫాదర్ ఆయనకు ఆశీర్వాదం చేశారు.తదుపరి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్నటు వంటి పునీత లూయిస్ చర్చ్ లో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గుడియాత్తం రోడ్డు నందు నూతనంగా నిర్మించిన సి.ఎస్.ఐ చర్చ్ నందు క్రిస్మస్ ప్రార్థనలో పాల్గొన్నారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే వెంకటే గౌడును ఘనంగా సన్మానించారు.

నేటి నుంచి ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47 రోజులు పాటు ఈ పోటీలు కొనసాగున్నాయి. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో మంగళ వారం ఉదయం 10 గంటలకు మెసానికల్ గ్రౌండ్స్ లో ప్రారంభం కానున్న ఈ కార్యక్రమమలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే. నారాయణస్వామి, రాష్ట్ర అటవీ విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక అభివృద్ధి శాఖ మంత్రి ఆర్ కే రోజా, ఎం.పి ఎన్ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్, ఇతర ఇతర ప్రజాప్రతినిధులు క్రీడాకారులు పాల్గొన్నన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి సోమవారం పర్యవేక్షించారు.

క్రిస్మస్ కానుకలు అందజేసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈక్రమంలో దేవర గుడిపల్లి, దేవలంపేట, పచ్చికాపల్లం,గిరిగదొన తదితర ప్రాంతాల్లోని చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. ఈనేపథ్యంలో టిడిపి జిడినెల్లూరు నియోజకవర్గ ఇంచార్జి డా థామస్ ఆదేశాల మేరకు నియోజకవర్గ యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ సారథ్యంలో గెరిగదొన చర్చిలో స్థానిక టిడిపి నాయకులు ప్రార్థన లలో పాల్గొన్నారు.ఈ క్రమంలో 10 వేల రూపాయలు కానుకలుగా సమర్పిం చారు. ఈకా ర్యక్రమంలో మండల టిఎన్టీ యూసీ ప్రధాన కార్యదర్శి లంబోదర రెడ్డి,గ్రామ కమిటీ అధ్య క్షుడు మోహన్ యాదవ్,ప్రధాన కార్యదర్శి యుగుందర్ పాల్గొన్నారు

"మట్టి బండి" తమిళ భాషలో "మణ్వండి"

విశాలాంధ్ర -తిరుపతి : రైతును ఇతివృత్తంగా చేసుకుని చేసుకొని నాగ భైరవ ఆదినారాయణ తెలుగులో రాసిన కవితా సంపుటి "మట్టి బండి" తమిళ భాషలో "మణ్వండి" గా గాలి గుణశేఖర్ అనువదించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ గంధమనేని శివయ్య భవన్, బైరాగి పట్టెడ, తిరుపతి లో ఆవిష్కరించారు. మేడసాని మాట్లాడుతూ ప్రపంచ రైతుల పక్షాన వారి కడగండ్లను ఈ కవితా సంపుటిలో ఆవిష్కరించారన్నారు. శ్రీకృష్ణదేవ రాయలు, తెనాలి రామకృష్ణుడు, చేమకూర వెంకట కవి, దువ్వూరి రామిరెడ్డి, తుమ్మల సీతారామమూర్తి చౌదరి రైతులను వర్ణించా రన్నారు.అవధాని ఆముదాల మురళి మాట్లాడుతూ మట్టి బండి నీ పరిచయం చేస్తూ ప్రపంచీకరణ ప్రభావం రైతులపై తీవ్రంగా ఉంద న్నారు ఎరువులు పురుగుమందులు విత్తనాలలో దగా పడి రైతు నష్టపో తున్నాడన్నారు. వ్యవసాయంలో తరాల మధ్య అంతరం పెరిగి రూపాయి వైపుకు నడిపిస్తుందన్నారు. కనుమరుగుతున్న వ్యవసాయ పదాలు అరక, కాడి, మేడి, కందెన ఇలాంటివి ఎన్నో ఇందులో పరిచయం చేశారన్నారు.మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ మట్టి బండి కవితా సంపుటి ఒక కండకావ్యం అన్నారు. దీనిపై వచ్చిన 83 వ్యాసాల సంపుటి "వరద గుడి" పై మాట్లాడారు. రైతు పరుల కోసమే పాటుపడతాడన్నారు.యేళ్ళ సత్యవతి మాట్లాడుతూ ఇందులో భాష సరళము, భావం బలంగా కవి ఆవిష్కరించారన్నారు. మట్టి బండి రాసిన కవి నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ అన్నం తింటు న్నాను కాబట్టి మట్టి బండి కవిత రాశాను అన్నారు. ఈ కార్యక్రమం విశ్వశ్రీ ఈ సమూఖ్య ఆధ్వర్యంలో ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు అధ్యక్షతన జరిగింది. ఇందులో బేరం సుందరరావు ,నూనె అంకమ్మరావు, సర్వోత్తమరావు, ఏనుగు అంకమ్మ నాయుడు, మన్నవ గంగాధర ప్రసాద్, నాదెండ్ల శ్రీమన్నారాయణ, టెంకాయల దామోదరం, తోట వెంకటేశ్వర్లు, ధర్మయ్య యువ శ్రీ మురళి, పేరూరు బాలసుబ్రమణ్యం, గంగవరం శ్రీదేవి, మస్తానమ్మ పాల్గొన్నారు

వెంకటగిరిలోని చర్చలకు కేక్ పంపిణీ చేసిన మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ సతీమణి దివ్య యాదవ్ చర్చ్ లో కేక్ కట్ చేసి వెంకటగిరి నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. లిఅనంతరం డాక్టర్ మస్తాన్ యాదవ్ గారు క్రిస్మస్ సంద ర్భంగా వెంకటగిరి లో ఉన్న ప్రతి ఒక్క చర్చ్ కి కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు ప్రభువు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.

క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధు

మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ

విశాలాంధ్ర - రేణిగుంట : క్రిస్మస్ సంబరాల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి . ఎమ్మెల్యే రేణిగుంట మండలంలో సోమవారం క్రిస్మస్ సంబరాల్లో భాగంగా సైంట్ జాన్ లూథరిన్ చర్చ్, జెరూసలేం ప్రేయర్ టవర్ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం నిరుపేదలకు, వికలాంగులకు నూతన వస్త్రాలను, స్టీల్ ప్లేట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డి, సర్పంచ్ నగేషం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

క్రిస్మస్ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : క్రిస్మస్ సందర్భంగా దాత పేదలకు దుస్తులు అన్నదాన శిబిరం ఏర్పాటు చేశారు క్రిస్మస్ పురస్కరించు చుకొని మండల వ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరిగాయి ప్రతి చర్చి నందు క్రైస్తవ సోదరులు ప్రార్థనలు నిర్వహించారు చిట్రెడ్డిపల్లికి చెందిన వెంకటరమణ దంపతులు 200 మందికి దుస్తులు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు చౌడేపల్లి శికారి పాలెం పక్షిరాజుపురం కొత్తలపురం తదితర గ్రామాల్లో చర్చలను సర్వాంగ సుందరంగా అలంకరించారు క్రైస్తవులు హిందువులు సహబాది భోజనాలు చేశారు

చిత్తూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రంలో చిత్తూరు నగరంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని అన్ని చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. సోమవారం ఉదయం నుంచి చర్చిల లో ప్రార్థనలు కొనసాగాయి. నగరంలో పలు చర్చిలలో జరిగిన ప్రార్థనలో స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసులు ఇతర ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా పలుచోట్ల అన్నదానాలు తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

వైసిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రావి దేవికా చౌదరి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా, వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, సీనియర్ మహిళా నాయకురాలు రావి దేవికా చౌదరి "క్రిస్టమస్" పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్‌లోని "క్రిస్టియన్" సోదర, సోదరీమణులకు "వెంకటగిరి మీడియా ద్వారా "క్రిస్మస్" శుభాకాంక్షలు తెలియజేశారు. డిసెంబర్ నెల వచ్చిం దంటే అందరికీ గుర్తొచ్చేది "క్రిస్టమస్" అని కులమతాలు పతీ తంగా ఈ "క్రిస్మస్" పర్వదినాన్ని జరుపుకుంటారని అన్నారు. శాంటాక్లాజ్ ఇచ్చే గిఫ్టులు మీ జీవితంలో ఆనందాలు నింపాలని కోరుకుంటూ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు మరియు వారి కుటుంబ సభ్యులకు మరొక్కసారి "క్రిస్మస్ శుభాకాంక్షలు" తెలియజేస్తున్నట్లు రావిదేవికా చౌదరి తెలిపారు.

బుల్లెట్ సురేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్ తండ్రి దివంగత బుల్లెట్ శ్రీనివాసన్ మొదలియార్ 24 వర్ధంతి పురస్కరించుకొని ఆయనకు కుటుంబ సభ్యులు చిత్ర పటానికి ఘనంగా నివాళర్పించి, న్యూ కాయనికట్టు వీధిలో ఉన్న తమ కార్యాలంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన బుల్లెట్ శ్రీని వాసన్ జ్ఞాపకాలు చిరస్మరణీయమన్నారు.ఆయన స్ఫూర్తితో బుల్లెట్ సురేష్ పలు సేవా కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో చూడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, టౌన్ బ్యాంకు చైర్మన్ రామ్ గణేష్, మాజీ మునిసిపల్ చైర్మన్ భాస్కర్, కార్పొరేటర్లు మురళి, నవీన్, కుట్టి, లక్ష్మణన్, జ్ఞాన జగదీష్, ఎ కె రవి, అలీ, దాడి మున్నా, అల్తాఫ్ మరియు మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ శేఖర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు చాంద్ భాష, స్టోర్ శివ, ఉదయ, సంతోష్, ఆర్ముగం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రభూమి స్మశాన స్థలంను పరిశీలించిన గ్రామపెద్దలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం (రుద్రభూమి) స్మశానస్థలంను గ్రామ పెద్దలుఆధ్వర్యంలో సోమవారం నాడు పరిశీలించారు.స్మశాన స్థలం 1.25 ఎకరాలు ఉందని,హద్దులు గుర్తించి,తదుపరి చర్యలు గై కొనుటకు చర్చలు జరిపారు.ఈ సందర్భంలో గతంలో రాజేష్ పారిక్ సహకారంతో చేతి పంపు కోసం బోరు వేశారని తెలియజేస్తూ గది నిర్మాణం కొఱకు కొంత ప్రణాళిక చేపట్టడం జరిగిందని పృథ్వి రవి గుర్తుకు తెచ్చారు.గతంలో అనుకున్న విధంగా గది నిర్మాణం చేపట్టాలని,అందుకు గ్రామస్తులు,యువత సహకారం తీసుకోవాలి అని బొప్పన తిలక్ బాబు సూచించారు.వీలైనంత త్వరగా కార్యాచరణ చేపట్టాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.సర్వే జరుపడానికి, చదును చేయడానికి వీలైనంత త్వరలో చర్యలకు పునుకుందామని దామోదర్ రెడ్డి అన్నారు. సమిష్టి కృషితో కార్యరూపం దాల్చేందుకు ఏకాభిప్రాయానికి వచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బొప్పన మోహన్ మురళి,పన్నెం నిర్మల్,మాడస్వామి,,కాంతిలాల్,కే గోపాల్,పెరిశెట్ల ఉదయ్, బుర్రా కృష్ణమూర్తి,కల్లూరి యుగంధర్, పన్నెం శేఖర్,కల్లివెట్టు శేఖర్(శేఖర్ మెడికల్స్), ఎన్. వెంకటేశ్వర్లు,నాప వాసు,వలస శ్రీను,మోహన్ రావు,చంద్రశేఖర్,మన్నెం సామ్రాట్ ,కాట్నకుమార్,కల్లూరు నారాయణ,మన్నెం బుషేంద్ర,గోదారి వెంకట మోహన్, పీవీ రమేష్,కల్లూరి వెంకటేశ్వర్లు,భాస్కర్,యన్నం భగవాన్,కేవీవెంకటేష్,కీర్తి గోపాల్,కట్టా గిరిబాబు,గుత్తి త్యాగరాజు,మీడియా నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

27న సదుం మండలంలో మంత్రి పర్యటన

విశాలాంధ్ర -సదుం : సదుం మండలంలో మంత్రి రామచంద్రారెడ్డి ఈనెల 27న పర్యటించ నున్నట్టు జడ్పిటిసి సభ్యుడు సోమశేఖర్ రెడ్డి తెలిపారు. పర్యటనలో భాగంగా మధ్యాహ్నం మూడున్నర గంటలకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించే కార్యక్రమంలో ట్యాబులు పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. తరువాత జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఎర్రతి వారి పల్లెల్లో కోటమలై అయ్యప్ప స్వామి ఆలయంలో పడిమెట్ల పూజలు సాయంత్రం నుంచి నిర్వహించే పూజోత్సవానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తోపాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలపడం జరిగింది. అయ్యప్ప ఆలయంలో పడిమెట్ల పూజలు ను ప్రజలు అందరూ వచ్చి స్వామి వారిని దర్శించుకొని వెళ్లవలసిందిగా కోరడం జరిగింది.

సదుం మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- సదుం : సదుంమండల పరిధిలోని గొంగివరిపల్లి,గుండ్లురువారిపల్లి, మిట్టపల్లి, నదిగద్ద, ఏర్రాతి వారి పల్లి, బూరగమందా,కల్లూరు బీసీ కాలనీలో ఉన్న క్రిస్టియన్ చర్చి ల నందు క్రిస్మస్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పాస్టర్ కే ధనరాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. క్రైస్తవ బిడ్డలు చాలామంది పాల్గొన్నారు. ఏసుప్రభు ప్రేమ స్వరూపిణి క్షమాపణ కలిగి ఉండాలని ఏసుప్రభు బోధనల గురించి బోధించారు. అలాగే ప్రతిఒక్కరూ ఒకరినొకరు ప్రేమించుకుని ఒక నొకరు క్షమాపణ కలిగి ఉండాలి అని అన్నారు. ప్రార్థన అనంతరం వస్త్రాలు పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నటరాజ్, గంగయ్య,సుశీల, టైటస్, రీన, రాజేష్ , జాన్ భక్తతులందరూ పాల్గొని దేవుని మహిమ పరిచారు.

ఆడుదాం ఆంధ్రకు తరలిరండి: కమిషనర్

విశాలాంధ్ర - గూడూరు : పట్టణ క్రీడాకారులు మంగళ వారం గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో నిర్వహిం చనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలలో పాల్గొనేందుకు పట్టణ క్రీడాకా రులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లా డుతూ ఏఏఆర్ స్టేడియంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ చేతుల మీదుగా ఆడుదాం ఆంధ్ర క్రీడాపో టీలను ప్రారంభిస్తామన్నారు. అలాగే సచివాలయాల పరీధిలో ఉన్న స్కూల్ క్రీడా మైదానాలలో మధ్యాహ్నం క్రీడాపోటీలు నిర్వహి స్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెప్పలపై శ్రీ కామాక్షి అమ్మవారు దర్శనం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి తెప్పోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం రాత్రి శ్రీ కామాక్షి అమ్మవారు దర్శనమిచ్చారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు తెప్పో త్సవం కన్నులపండుగగా జరిగి ంది. విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీ కామాక్షి, లక్ష్మీ, సరస్వతి అమ్మవారు కపిలతీర్థం పుష్కరిణిలో ఏడు చుట్లు తిరిగారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్ర బాబు, ఏఈవో శ్రీ సుబ్బరాజు, సూపరిం టెండెంట్ శ్రీ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ రవికుమార్, శ్రీ బాలకృష్ణ, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ యువజన విభాగం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన పెద్దిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి :వైయస్ఆర్ యువజన విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి రూపొందించిన నూతన సంవత్సరం 2024 క్యాలెండర్లను రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం తిరుపతిలోని మంత్రి స్వగృహంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రి చేయటమే లక్ష్యంగా యువజన విభాగం పనిచేయాలని పిలునిచ్చినిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లి వివరించాలని తెలిపారు.రాష్ట్రంలోని యువతలో ప్రతిభను వెలికితీసి ,క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జరిగే ఈ పోటీలలో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యువజన విభాగం నాయకులకు,జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా యువజన విభాగం అధ్యక్షులు హేమంత్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యువతకు అనేక ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించారని,జగనన్న పాలనలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని యువత ఎల్లపుడు జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తామని అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లక్షా నలభై వెలమందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత జగన్ కే దక్కిందని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా అన్ని వర్గాల ప్రజలకి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లాంటివి అని అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరొక సారి అధికారంలోకి తీసుకురావటానికి యువజన విభాగం మరింత కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్,జిల్లా కార్యదర్శి జంపాల రాజేష్,ముని కుమార్, శివకృష్ణ యాదవ్,అనిల్, రాధాకృష్ణ, లవ కుమార్, వినోద్, నిఖిల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్సంగ నిలయంలో అభిషేకమహొత్సవం

విశాలాంధ్ర - గూడూరు : శ్రీ శ్రీ విజయ దుర్గ పీఠాధిపతుల వారి దివ్య ఆశీస్సులతో మంగళవారం మార్గశీర్ష పౌర్ణమి శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి మహా పర్వదినం సందర్భంగా గూడూరులోని సత్సంగ నిలయంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి షోడశ ఉపచార సహిత పంచామృత పూర్వక సుగంధ ద్రవ్యాలతో అభిషేక మహొత్సవం నిర్వహించనున్నట్లు ఆ నిలయం నిర్వాహకులు డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. శ్రీపాద, శ్రీ వల్లభ స్వామివారి సిద్ధ మంగళ స్తోత్రం 108 పర్యాయాలు సామూహిక పారాయణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి అఖండ హారతులతో విశేష పూజలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అలాగే సాయంత్రం శ్రీ విజయ దుర్గ అమ్మవారి నక్షత్ర పూర్వక అది దేవతా ప్రత్యధి దేవతా సహిత మహానవావరణ హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణం లోని భక్తులు విశేష కార్యక్ర మంలో పాల్గొని అమ్మవారు, దత్తాత్రేయ స్వామిల అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

నేడు పౌర్ణమి గరుడసేవ రద్దు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 26వ తేదీన పౌర్ణమి గరుడసేవను టీటీడీ రద్దు చేసింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు జరుగుతున్న కారణంగా పౌర్ణమి గరుడసేవ ఉండదు. ఈ విషయాన్ని భక్తులు గమనించగలరు.

14వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరవధిక దీక్షలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులో అంగన్వాడీ కార్యకర్తల నిరవధిక దీక్షలు సోమవారం 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సేవకుల భవనం వద్ద సీఐటీయూ నాయకులు జోగి శివకుమార్, అడపాల ప్రసాద్, బుడతాటి చంద్రయ్య తదితరులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు 14 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రూ. 26వేలు వేతనం చెల్లించాలన్నారు. అనంతరం నినాదాలు చేశారు. దీక్ష శిబిరంలోనే క్రిస్టమస్ వేడుకలు చేసుకున్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ బిజెపి కార్యాలయంలో గూడూ రు అర్బన్ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం అటల్ బీహారీ వాజ్ పేయి 99వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మాజీ ప్రధాని వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళల ర్పించారు. అనంతరం వాజ్ పేయి జన్మదినాన్ని పురస్కరించుకుని నరసింగ రావుపేటలో ఉన్న బాలసదనంలో విద్యార్థినులకు స్వీట్లు, బిస్కెట్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గం కో కన్వీనర్ కుంటా నరేంద్ర, ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, కె సాయి లక్ష్మణ్, టౌన్ ఉపాధ్యక్షులు. జీవి నాయుడు, ఎం. సురేష్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు డాక్టర్ మరీదాసు, టౌన్ మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె మీరా సాహెబ్, టౌన్ ఎస్ టి మోర్చా అధ్యక్షులు బీవీ. సుబ్బయ్య, టౌన్ కార్య దర్శులు నీలి ధనుంజయ, గుంజి ప్రేమ సుందర్, చిట్టి, జానకిరామ్ పేట బూత్ అధ్యక్షులు వాసు నాయుడు, షేక్ అక్బర్, అల్లా బక్షు, శ్రీను పాల్గొన్నారు.

జనవరి ఒకటి వరకు టోకెన్ కలిగిన భక్తులకే శ్రీవారి దర్శనం

విశాలాంధ్ర - తిరుమల :ముందుగా ప్రకటించిన మేరకు రానున్న ఏడాది జనవరి ఒకటో తేదీ వరకు టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే శ్రీవారి దర్శనం లభిస్తుందని టీటీడీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. డిసెంబర్ 23 నుండి 2024 జనవరి 1వ తేదీ వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన సర్వ దర్శన టోకెన్ల కేటాయింపును సోమవారం ఉదయం 4.27 గంటలకు పూర్తి చేయడమైనది. తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, జీవకోన హైస్కూల్, బైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్, ఎంఆర్ పల్లిలోని జడ్పి హైస్కూల్ కేంద్రాలలో 90 కౌంటర్లలో 10 రోజులకు గాను 4 లక్షలకుపైగా సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్ల జారీ ప్రక్రియను పూర్తి చేసినట్లు పేర్కొంది. తదుపరి సర్వదర్శనం టైం స్లాట్ టోకెన్లను జనవరి 2వ తేదీ నుండి యధావిధిగా ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అలాగే గతంలో మాదిరి టోకెన్లు లేని సర్వదర్శన భక్తులను జనవరి 2వ తేదీ నుంచి శ్రీవారి దర్శనానికి అనుమతించనున్నట్లుపేర్కొన్నారు. కాగా ప్రస్తుతం జనవరి ఒకటో తేదీ వరకు టోకెన్లు లేని భక్తులను దర్శనానికి అనుమతించరు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించగలరని టీటీడీ కోరింది.నేడు టిటిడి పాలక మండలి సమావేశం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం మంగళవారం జరగనుంది. తిరుమలలోని శ్రీ అన్నమయ్య భవనంలో ఉదయం 10 గంటలకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు కళ్యాణమస్తు కార్యక్రమాన్ని పునరుద్ధరించే విషయంపై ప్రధాన అజెండాగా చర్చ సాగనున్నట్లు సమాచారం. అలాగే భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న పీఏసీ 5 సమదాయాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు.. అలాగే అలిపిరిలో నిర్మించ తలపెట్టిన ఉచిత వసతి సముదాయానికి సంబంధించి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని చర్చించనున్నట్లు తెలిసింది. అలాగే అలిపిరి వద్ద గల భూదేవి కాంప్లెక్స్ సమీపంలో టైం స్లాట్ టోకెన్ల భక్తుల కోసం శాశ్వత ప్రాతిపదికన క్యూలైన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చర్చకు రానున్నట్లు సమాచారం.

ఆహ్లాదకరంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని పాత వెంకటాపురం చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా చర్చిని విద్యుత్ దీపాలతో ఎంతో సుందరంగా అలంకరించారు తర్వాత ఉపదేశకులు ఏసు పాదం ఆధ్వర్యంలో ప్రార్థనలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

తిరుపతి షెకీనా చర్చిలో ఘనంగా జరిగిన క్రిస్మస్ ఆరాధనలు

విశాలాంధ్ర -తిరుపతి : లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినము పురస్కరించుకొని తిరుపతి కె.బి.లే ఔట్ లోని షెకీనా చర్చి నందు పాస్టర్. అరుల్ అరసు గారి ఆధ్వర్యములో సోమవారం ఉదయం 7గ.ల నుండి మధ్యాహ్నం 12 గ.ల వరకు రెండు ఆరాధనలుగా జరిగాయి. క్రిస్మస్ గీతాలు, బైబిల్ పఠనము, పిల్లల నృత్యాలు, నాటికల ద్వారా యేసుక్రీస్తు జనన దృశ్యాలు జనులను ఆకట్టుకున్నాయి. పాస్టర్. అరుల్ అరసు క్రిస్మస్ సందేశమిస్తు పాపములోను, చీకటిలోను జీవించే ప్రజలను రక్షించుటకు క్రీస్తు రక్షకునిగా జన్మించడం శుభపరిణామంటు యేసుక్రీస్తు ద్వారా మానవాళికి నిత్య రక్షణ భాగ్యం కలిగినదని బోధించారు. వందలాది మంది క్రైస్తవులు, క్రైస్తవ వేతరులు పాల్గొని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాక్షలు తెలుపుకొనిరి. క్రిస్మస్ కేకులు పంచిపెట్టడం జరిగినది.

కంచం వారి పల్లి క్రికెట్ గ్రౌండ్లో ఆడుదాం ఆంధ్ర క్రికెట్

విశాలాంధ్ర -సదుం : సదుం మండలం లో కంచం వారి పల్లి దగ్గర ఉన్న క్రికెట్ గ్రౌండ్లో ఆడుదాం ఆంధ్ర క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా మంగళవారం ఉదయం 9 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ ఎవరితో ఎవరు మ్యాచ్ ఊటు పల్లి గ్రామ పంచాయతీ,చింతల వారి పల్లి గ్రామ పంచాయతీ కావున ఉదయం 8:30 నిమిషాలకి టీమ్ సభ్యులు అందురు తప్పకుండా గ్రౌండ్ లో అందుబాటులో ఉండవలెను ఒక్క మ్యాచ్ మాత్రమే ఉంటుంది. గెలిచిన వారు మండలం టీమ్ లతో ఆడుతారు. అని నిర్వాహకులు తెలియజేయడం జరిగింది.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-కల్లూరు బీసీ కాలనీలో ఉన్న క్రైస్ట్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.పాస్టర్ కే ధనరాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. క్రీస్తు నామమున బోధనలు భక్తులకు బోధించారు. ఏసుప్రభు ప్రేమ స్వరూపిణి క్షమాపణ కలిగి ఉండాలని ఏసుక్రీస్తు బోధనల గురించి బోధించారు. అలాగే మీరు ఒకరినొకరు ప్రేమించుకుని ఒక నొకరు క్షమాపణ కలిగి భక్తులు ప్రార్థనలు ఎదగాలని ఏసుప్రభు యొక్క బోధనలు తెలియజేశారు. ప్రార్థన అనంతరం వస్త్రాలు పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నటరాజ్, గంగయ్య,సుశీల, టైటస్, రీన, రాజేష్ , జాన్ భక్తతులందరూ పాల్గొని దేవుని మహిమ పరిచారు.

ప్రభుత్వం అనుమతి కొంతైతే దోచుకుంది మరి ఎంతో

రాష్ట్ర బిజెపి నాయకురాలు మోర్చ మహిళ నిషిధ రాజు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గం విజయపురం మండలంలో పాదార్కాడ గ్రామం నందు క్వారీని పరిశీలించి పరిశీలనకు బిజెపి మహిళా మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యురాలు యం. నిషీధ రాజు జిల్లా ఉపాధ్యక్షుడు కైలాసం బిజెపి కార్యకర్తలతో కలిసి పర్యటించి ఇక్కడ ఉన్న సమస్యను ప్రజలు అందరితో మాట్లాడుతూ వాళ్ళ క్వారీ సమస్యను వివరించడం జరిగింది.యం. నిషీధ రాజు మాట్లాడుతూ ఆ క్వారీని చూస్తే దానికి తగినటువంటి పరిమితులు లేవు బౌండ్రి లేదు అక్కడ ఎలాంటి బిల్లులు లేవు లారీలు తర్వాత వచ్చి క్యొన్ మాత్రమే ఉన్నాయి కానీ వాళ్ళు మమ్మల్ని చూసి అన్ని బయటకి పెట్టినారు మేం బిల్లులు అడిగితే బిల్లు మా దగ్గర లేదన్నారు ఎవరు క్వారీ ఓనరంటే పేరు చెప్పమంటే పేరు చెప్పడం లేదు తర్వాత ఇక్కడ మండల జిల్లా ఏడి తర్వాత వచ్చి తాసిల్దార్ సిబ్బంది నడిపిస్తున్నారు కానీ తప్పుడు ఎన్వోసీల్ ఇచ్చి క్వారీలు నడిపించడం నడిపించడంను మేము గమనించాము కాబట్టి తప్పుడు ఎన్వోసీలు ఇచ్చినటువంటి ఆఫీసర్ నందన్ కూడా అందరి పైన చర్య తీసుకోవాలని కలెక్టర్ కూడా వినిపిస్తున్నాము అక్కడికి ఎవర్ని రానీయకుండా రౌడీలను పెట్టి రచ్చ రచ్చలు పెట్టి వేడుకలుచూస్తున్నారు అక్కడున్నటువంటి 62 ఎకరాల భూమిని క్వారీకి కాదు రెండో ఇచ్చినటువంటి ఎన్ఓసీల్లో 62 ఎకరాలు రాళ్లు రప్పలు, గుండ్లు ముళ్ళు తర్వాత ల్యాండ్ పనికిరాదు ఫైర్ చేస్తే ల్యాండ్ పనికిరాదని చెప్తున్నారు కానీ అది దాన్ని అడంగల్ తీస్తే పక్కా పట్టాలంటే తర్వాత అందరికీ డి కేటీలు ఎప్పుడో ఇచ్చున్నారు అది పుంజా భూమి అని చెప్పి అడంగల్ లో ఉంది కానీ ఈ ఆఫీసర్లు ఎందుకో గాని డబ్బులు కాసి పోడవలేక దేనికి ఆస్పదలో లేక పొలిటికల్ ప్రజలు కానీ తప్పుడు ఎన్ఓసీలు ఇవ్వడం వల్ల విజయపురం మండలం పూర్తిగా నాశనం అయిపోతున్నది ఈ కొండలైతే కొండల్లో ఈ కొండలు లేకపోతే ఇక్కడ ఉన్నటువంటి ప్రజలందరూ కూడా నీళ్లు దొరకవు చెరువులు నిండవు బావ బ్రతుకంతా చాలా దుర్భరం అవుతుంది. ఇక్కడి నుంచి ఊర్లో వదిలిపోవాలంటేవదిలిపోయేటువంటి పరిస్థితి కూడా ఏర్పడుతుంది కాబట్టి వెంటనే ప్రభుత్వం కూడా సహకరించి అక్కడ ఉన్నటువంటి అడవి జంతువులన్నీ కాపాడమని భారతీయ జనతా పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాము. ఈ కార్యక్రమానికి విజయపురం మండలం అధ్యక్షుడు రాము, జిల్లా ఉపాధ్యక్షుడు కైలాసం, పాదార్కాడ సర్పంచ్ బొబ్బిలి, విజయపురం మండలం ఇన్చార్జ్ పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకుడు యుగంధర్ రాజు, యువ మోర్చా లేపాక్షి, మునికృష్ణ, జానీ, నగరి సోషల్ మీడియా కన్వీనర్ వేణు, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం :గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి జన్మదిన పురస్కరించుకొని సువరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఆనాడు అటల్ బిహారీ వాజ్పేయి గారు తీసుకున్నటువంటి విప్లవాత్మకమైన పరిపాలన విధానాలు నేటికీ అత్యద్భుతమైనటువంటి ఫలాలను అందిస్తున్నది. వారి స్ఫూర్తితో ఎన్నో అద్భుతమైన పరిపాలన విధానాలను నేటికిని భాజపా అమలు పరచగలుగుతున్నది. ప్రపంచంలోనే అత్యంత పెద్ద రాజకీయ పార్టీలను అత్యధిక సభ్యత్వాన్ని కలిగి ఉన్న పార్టీ గాను కీర్తించబడుచున్నది. వారి స్ఫూర్తిని ధ్యేయంగా తీసుకొని నేటికిను వాటిని అమలు పరుస్తూ, గౌరవనీయులైన మన ప్రధాన మంత్రులు శ్రీ దామోదర్ మోడీ గారు పరిపాలనను కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి యువ మోర్చా, మహిళా మోర్చా, కిసాన్ మోర్చా సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,ఈ కార్యక్రమంలో వివి డి కుమార్ రాజు, జె సోమశేఖర్,సి విశ్వనాథం,వి ద్రాక్షాయని, వెంకటేశు ,ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం

విశాలాంధ్ర- రామచంద్రాపురం : వడమాలపేట మండలంలోని అప్పలాయిగుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామిజీ ఆధ్వర్యంలో స్వామి వారి దర్శనం వచ్చే భక్తులు దర్శనాంతరం ఆకలితో తిరిగి వెళ్ళకూడదు సదుద్దేశంతో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వంత నిధులతో నిరంతరం నిత్యాన్నదానం కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు అందులో భాగంగా ఈ రోజు 300 మందికి అన్నదానం చేయడం జరుగుతుందని స్వామిజీ తెలిపారు.

గూడూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్డులో ఉన్న సార్వత్రిక క్రైస్తవ ప్రార్థన మందిరం, అంబేద్కర్ నగర్ వద్ద ఉన్న హోసన్నా మందిరంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు క్రిస్మస్ పండుగ విశిష్టతను వివరించారు. దైవ సందేశాన్ని అందించారు. అలాగే పట్టణంలోని ఎస్ఏఎల్సీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని ఎస్ఏఎల్సీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేసి ప్రత్యేక గీతాలను ఆలపించారు. పాస్టర్ ప్రశాంత్ కుమార్ క్రిస్మస్ పండుగ, ఏసుప్రభు పుట్టుక గొప్పతనాన్ని వివరించారు. దైవ సందేశాన్ని అందించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరులో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డి గారి సతీమణి రేణుక రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ప్రముఖ సి.ఎస్.ఐ చర్చి తోపాటు శ్రీనగర్ కాలనీలోని క్రిస్టియన్ అసెంబ్లీ చర్చి నందు జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి చీరలను ఆమె పంపిణీ చేశారు. తదనంతరం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గ్యాస్ నాగరాజు స్వగృహంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

రూ.8 కోట్లతో..
రామాపురం రహదారికి మహర్దశ

తుడా, ఆర్ అండ్ బి భాగస్వామ్యం..
తుడా రూ.4 కోట్లు, ఆర్ అండ్ బి రూ.4 కోట్లు నిధులతో
సర్వాంగ సుందరంగా నిర్మాణం
భూమిపూజ చేసి ప్రారంభించిన.. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్/ రామచంద్రాపురం : తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం నుంచి రామచంద్రాపురం మండలం గంగిరెడ్డి పల్లి వరకు ఉన్న రహదారికి మహర్ధశ పట్టనుంది. డబుల్ రోడ్డు పనులకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. స్వయంగా జేసీబీ ఎక్కి బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. తిరుపతి రూరల్ మండలం శరవేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోంది. ఈ క్రమంలో అధ్వాన్నంగా ఉన్న రహదారులను సర్వాంగ సుందరంగా తీర్చిది ద్దేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంకల్పించారు. తుడా, ఆర్ అండ్ బి భాగస్వామ్యంతో రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. తుడా నుంచి రూ.4 కోట్లు, ఆర్ అండ్ బి నుంచి రూ.4 కోట్ల నిధులను బీటీ రోడ్డు నిర్మాణానికి కేటాయించినట్లు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. పూతలపట్టు - రేణిగుంట జాతీయ రహదారి నుంచి గంగిరెడ్డి పల్లి వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు పనులు రెండు దశల్లో చేపట్టనున్నట్టు వివరించారు. రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ ఇప్పటికే జరిగిన నేపథ్యంలో మొదటి దశలో జాతీయ రహదారి నుంచి స్వర్ణముఖి వరకు, రెండో దశలో గంగిరెడ్డి పల్లి వరకు రోడ్డు నిర్మాణం ఉంటుందన్నారు. ఈ మార్గం అభివృద్ధికి కృషి చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వాహనదారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని గుత్తేదారు సుభగిరికి తుడా ఛైర్మెన్ సూచిం చారు. వరద ఉధృతికి దెబ్బ తిన్న బ్రిడ్జి ల నిర్మాణ అంచనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో నిధుల కేటాయింపు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలోతిరుపతి రూరల్ మండలం, రామచంద్రాపురం మండలానికి చెందిన నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని తిరుపతి నగరంలో
ఘనంగా నిర్వహించండి

----- కే.రాధాకృష్ణ పిలుపు -----

విశాలాంధ్ర - తిరుపతి : నగర ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం బైరాగి పట్టెడలో ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధా కృష్ణలు హాజరై ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 26వ తేదీ మంగళ వారం ఘనంగా ఏఐటియుసి శ్రేణులు నిర్వహిం చాలని, దేశవ్యాప్తంగా బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాల్లో మార్పు లు తీసుకువచ్చి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా తీసు కువచ్చి కార్మికులను కట్టు బానిసలు చేసే ప్రయత్నానికి శ్రీకారం చుట్టిందని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నదని ఆ పోరాటానికి అన్ని రకాల సహాయ సహకారాలు భారత కమ్యూనిస్టు పార్టీ అందిస్తున్నదని అలాంటి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం ప్రతి కార్మికుడి పై ఉందని అది తిరుపతి నగరంలో ప్రతిబింబించాలని తిరుపతి నగరం అంతా ఎర్రజెండాలతో అలంకరణ చేయాలని జెండాలు ఎగురవేసి ఉదయం 10 గంటలకు గంధమనేని శివయ్య భవన్లో జరిగే సభకు అందరూ హాజరు కావాలి అని వారు పిలుపునిచ్చారు నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి మాట్లాడుతూ నగరంలో ఉన్న అన్ని కార్మిక సెంటర్లలో తోరణాలతో అలంకరణ చేయాలని అన్ని జెం డాలు ఉదయం 8 నుండి 9 గంటల లోపు పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని 99 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిరు పతి నగరంలో 99 కేంద్రాలలో జెండాలు ఎగరవే యాలని సమావేశం తీర్మానించినట్లు ఆయన తెలిపారు,ఉదయం 10 గంటలకు బైరాగి పట్టెడ ఆఫీస్ వద్దకు చేరుకోవాలి అని ఆయన కోరారు ఈ సమావేశానికి నగర అధ్య క్షుడు కేవై రాజా అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ సిహెచ్ శివకుమార్, ఎన్ శివ, వైఎస్ మణి,లు నగర ఆఫీస్ బేరర్స్, వీధి వర్తక వ్యాపార సంఘం నాయకులు శ్రీనివాసులు,, మహేంద్ర, సురేష్, వెంకటేష్, ఆటో సురేష్, గణేష్, పురుషో త్తం, రాజశేఖర్, రవి, హరిబాబు, ప్రమీల, పార్వతి ,తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి జిల్లాలో క్రీడా సందడి

ఆడుదాం ఆంధ్ర పోటీల నిర్వహణకు సర్వం సిద్ధం చేసిన జిల్లా యంత్రాంగం
పండుగ వాతావరణం లో అట్టహాసంగా పోటీల నిర్వహణ
ఈనెల 26 నుండి ఫిబ్రవరి 5 జిల్లా స్థాయి పోటీల నిర్వహణ: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు మరియు నేటి ఆధునిక జీవనం లో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం నకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయనే ఉద్దేశ్య తో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణకు నడుం బిగించింది. ఈనెల 26 నుండి ఫిబ్రవరి 5 వరకు జిల్లాస్థాయి పోటీల నిర్వహణ.ఈ నెల 26 నుండి 47 రోజుల పాటు జిల్లాలో 612 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తియ్యాయని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో ఖో పోటీలకు సంబంధించి జిల్లాలో మొత్తం 1,31,698 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారని, క్రీడల నిర్వహణకు అవసరమైన అన్ని కిట్లను పంపిణీ చేయడం జరిగిందని..సచివాలయ స్థాయి- ఈ నెల 26 నుండి జనవరి 9 వరకు.మండల స్థాయిలో జనవరి 10 నుండి 23 వరకు నియోజకవర్గస్థాయిలో జనవరి 24 నుండి 30 వరకు జిల్లా స్థాయిలో జనవరి 31 నుండి ఫిబ్రవరి 5 వరకు జరుగునని,జిల్లాలో మొత్తం515 క్రీడల నిర్వహణకు మైదానాలు గుర్తించామని క్రీడాకారులు అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టాం.: జిల్లా కలెక్టర్ ఈనెల 26న ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం నకు జిల్లా కేంద్రంలో మెసానికల్ గ్రౌండ్స్ వేదిక అని,ఈ కార్యక్రమము లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక అభివృద్ధి శాఖ మంత్రి ఆర్ కే రోజా, ఎం.పి ఎన్ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్, ఎం.ఎల్.సి, ఎమ్మెల్యేలు పాల్గొన్న ఉన్నారని అందరూ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

తిరుపతి చర్చల్లో ఘనంగా జరిగిన క్రిస్మస్ సేవకులు తిరుపతిలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న రాజకీయ నాయకులు ప్రజలు వాటికి సంబంధించిన చిత్రాలు